# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 105 | వరంగల్ | శుక్రవారం, 02 జనవరి 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745


## పాలకుర్తిలో రక్త పింజర

# కలకలం

- భయభ్రాంతులకు గురవుతున్న స్థానికులు
- ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెట్ల పొదలు
- విష జంతువులు, సర్పాలకు ఆవాసంగా తుమ్మపొదలు
- చనిపోయిన పందుల కబేళాల ప్రత్యక్షం
- పాలకవర్గం పట్టించుకోవాలని ప్రజల వినతి

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :**


పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా మారింది పాలకుర్తి పట్టణ పరిస్థితి. పలు కాలనీలో చెత్తాచెదారం, అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. ముఖ్యంగా నూతన పాలకవర్గ సభ్యులకు ఆయా సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇప్పటికైనా పాలకవర్గ సభ్యులు సమస్యలను పట్టించుకోని పరిష్కరించాలని పట్టణవాసులు, ప్రజలు కోరుతున్నారు.

### పాలకుర్తిలో హఠాత్తుగా రక్త పింజర

పాలకుర్తిలోని చారగొండ్ల మల్లయ్యకాలనీలో ఉన్నట్టుండి కొండచిలువ పోలికలతో ఉండే రక్తపింజర హఠాత్తుగా ప్రత్యక్షమైంది. ఈ పింజరను చూసిన స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏం జరుగుతుందో అని నివాసాలకే వారు పరిమితం అవుతున్నారు. అధికారులు, పాలకులు చొరవ తీసుకొని పట్టుకోవాలని వారు కోరుతున్నారు.

### ఖాళీ స్థలాల్లో ఏపుగా తుమ్మచెట్లు

పట్టణ కేంద్రంలోని పలు కాలనీల్లో ఖాళీ స్థలాలు తుమ్మ చెట్లకు ఆవాసంగా మారుతున్నాయి. పెద్ద పెద్ద పొదులుగా ఉండడంతో విష జంతువులు, విష సర్పాలకు అవి నివాసంగా మారుతున్నాయి. ముఖ్యంగా వర్షాలు పడ్డప్పుడు మోకాలు లోతు నీరు నిల్వ ఉండడం జరుగుతుంది. ఏటేటా ఇదే పరిస్థితి పునరావృతం అవుతున్న ఆయా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.



### బాట ఉన్నా.. లేనట్టే!

మండల కేంద్రంలోని పాలకుర్తి స్టేషన్గన్పూర్ ప్రధాన రోడ్డు నుంచి ఓ జూనియర్ కళాశాలకు, ఓ కాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. రహదారికి ఇరువైపుల చెట్ల కొమ్మలు అల్లుకుపోవడంతో నడవలేని దుస్థితి నెలకొంది. రహదారి పరిసరాల్లో స్థానికులకు చెందిన ప్లాట్లు ఉండడంతో ఆయా ఖాళీ ప్రదేశాల్లో చెట్ల కొమ్మలు విపరీతంగా పెరిగాయి. ప్రస్తుతం అవి వనాలను కనిపిస్తున్నాయి. ఆయా చెట్ల పొదల్లో పందులు, ఇతర జంతువులు ఆవాసంగా మార్చుకొని నివసిస్తున్నాయి. చనిపోయిన పందుల కబేలాలతో దుర్వాసన వస్తుంది. ఈ విషయంపై సర్పంచి కమ్మగాని విజయ నాగన్నగౌడ్ వివరణ కోరగా శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. చనిపోయిన పందులను ఖాళీ స్థలాల్లో పడేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యదర్శి మనోహర్ స్వామిని వివరణ కోరగా చరవాణిలో స్పందించలేదు.







## గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి

# శుభాకాంక్షలు

పాలకుర్తి వాణి, హైదరాబాద్: నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాదులోని లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ని సీఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## ఎర్రబెల్లి ట్రస్ట్ సేవలు

# మరువలేనివి..

- నిరుపేదల సేవే ఎర్రబెల్లి ట్రస్ట్ లక్ష్యం
- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్

2 లో



# ఎర్రబెల్లి ట్రస్ట్ సేవలు మరువలేనివి..

- **నీరుపేదల సేవే ఎర్రబెల్లి ట్రస్ట్ లక్ష్యం**
- **బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైనతాగునీరుందించడం కోసం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారని బి ఆర్ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ తెలిపారు.జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోలక్ష్మీనారాయణపూరం గ్రామంలో ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ను గ్రామ సర్పంచ్ బోడిగే ప్రదీప్ తో కలిసి ప్రారంభించారు.



బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ అనంతరం మాట్లాడుతూ పేదలకు సేవ చేయడమే ఎర్రబెల్లి ట్రస్ట్ ఏకైక లక్ష్యం అని అన్నారు.గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా, ఎర్రబెల్లి ట్రస్టు సేవలు ఉంటాయని తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్స్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు సహకారంతో ఇప్పటికే గ్రామాలలో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలిపోయిన గ్రామాల్లో ప్రజల సౌకర్యం కోసం మరిన్ని వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,జరుపుల బాలు నాయక్, పడిశే అశోక్, సరిత పరుశరాములు. గ్రామ శాఖ అధ్యక్షులు గుండెవేణి శ్రీకాంత్, లోడంగి గట్టయ్య, పోగు వాసుదేవ్, గుండె బిక్షపతి, పోగు అశోక్, ప్యారపు స్వామి, బెల్లి సోమయ్య, గిలకత్తుల అశోక్, కట్లన్నారాయణ, బోడిగే బిక్షపతి, బందెపెల్లి సోమ నర్సయ్య, చిటురిచెంద్రయ్య, కోల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్‌కు ఉపాధి, పునరావాస పథకం

**పాలకుర్తి వాణి, జనగామ :** ట్రాన్స్ జెండర్స్‌కు ఆర్థిక పునరావాస పథకం కింద అర్హత గల ట్రాన్స్ జెండర్స్ నుండి దరఖాస్తులు ఆహ్వానం - సంబంధించి. జనగామ జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్‌కు ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ.75,000/ చొప్పున మొత్తం 3 యూనిట్లకు రూ.2,25,000/ (రెండు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే) 100% సబ్సిడీతో మంజూరు చేయబడును. కావున జిల్లాలోని అర్హత గల ట్రాన్స్‌జెండర్స్ నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. అర్హులైన ట్రాన్స్‌జెండర్స్ ఈ ప్రకటన తేదీ నుండి 10012026 లోపు https://wdsc.telangana.gov.in నందు దరఖాస్తు అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ జి6, కలెక్టరేట్ కాంప్లెక్స్ నందు దరఖాస్తు చేసుకోవాలని కే. కోదండరాములు ఒక ప్రకటనలో తెలిపారు.



## రోడ్డు భద్రత నియామలను తప్పక పాటించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

పాలకుర్తి వాణి, జనగామ: ఈ నెలలో జరిగే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్ ని గురువారం తన ఛాంబర్ లో కలెక్టర్ ఆవిష్కరించారు. 01 నుండి 31.01.2026 వరకు అన్ని పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు శ్రీ సోమేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** జనగాం జిల్లా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జనవరి 02న శుక్రవారం ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న గురువారం తెలిపారు. దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆలయంలోని కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.



## పేద కుటుంబానికి ఆసరా

**పాలకుర్తివాణి, పెద్దవంగర :** వడ్డేకొత్తపల్లికి చెందిన గొట్టిముక్కుల (హోటల్) యాదగిరి కుటుంబ సభ్యులకు నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్, వడ్డేకొత్తపెల్లి ఆరవ వార్డు సభ్యుడు కుమ్మరి రామ్మూర్తి 25 కేజీల బియ్యాన్ని అందించారు. రామ్మూర్తి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని, మనం ఎంత సంపాదించామన్నది కాదు ముఖ్యం ఎంతమంది పేదవారికి సహాయం చేశామన్నదే ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ పేదవారికి ఏదో ఒక రకమైన సహాయం చేయాలని అన్నారు. తెలంగాణ యూత్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి కిరణ్ చారి, యూత్ సభ్యులు ఉమ్మనబోయిన సంపత్ కుమార్, వెల్మ బీరన్న, నాయకులు శివరాత్రి మహేందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ జిల్లా ప్రజలు సుభిక్షంగా జీవించడానికి ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయుటకు భాగస్వామ్యులు అయినప్పుడే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ డిఆర్డిఏ) ఉద్యోగుల తో పాటు వివిధ శాఖల ఉద్యోగులు ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ సత్యసారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డిఓ సుమ, సీఈవో, డిఆర్డిఓ రామ్ రెడ్డి లకు పుష్పగుచ్ఛాల అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి మిఠాయి పంపించేశారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341